భారతీయ నాగరిక్ సురక్షా (రెండవ)సంహిత2023

నిన్నటి తరువాయి

# ఆస్తుల జప్తుల్లో రక్షణలు వారెంట్ లేకుండానే అరెస్టులు



**పోలీసుల అధికారాలు మరింత విస్తృతం**

- ప్రజల భద్రత, నేరాల నివారణ, క్రిమినల్ దర్యాప్తులు చేపట్టడం వంటి పోలీసు విధులను, అధికారాలను సి.ఆర్.పి.సి. వివరిస్తుంది. అరెస్టు, నిర్బంధంలోకి తీసుకోవడం, తనిఖీలు, స్వాధీనం, బల ప్రయోగం వంటి అధికారాలు కూడా ఇందులో ఉన్నాయి. అయితే పోలీసులు అక్రమ నిర్బంధాలు, అధిక బలప్రయోగం, కస్టడీలో హింసకు పాల్పడటం, అధికార దుర్వినియోగం వంటి చర్యలకు పాల్పడకుండా ఉండేందుకు వ్యక్తులకు రక్షణ కల్పించే పరిమితులను కూడా సి.ఆర్.పి.సి. ఏర్పరచింది. యథేచ్ఛగా తమ అధికారాలను పోలీసులు దుర్వినియోగం చేయకుండా సుప్రీంకోర్టు కూడా కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించింది. అయితే నిర్బంధం, పోలీసు కస్టడీ, చేతులకు బేడీలు వేయడం వంటి అంశాలపై నిబంధనలను బీఎన్ఎస్ఎస్2లో సవరించారు.

**పోలీసు కస్టడీ విధానంలో మార్పు**

- ఒక వ్యక్తిని 24 గంటలకు మించి పోలీసు కస్టడీలో ఉంచరాదని రాజ్యాంగం, సి.ఆర్.పి.సి.లు స్పష్టం చేస్తున్నాయి. ఒకవేళ 24గంటల్లో పోలీసు కస్టడీ విచారణ ముగించలేకపోతే 15 రోజుల వరకు మేజిస్ట్రేట్ దాన్ని పొడిగించవచ్చు. తగిన కారణాలున్నాయని సంతృప్తి చెందినప్పుడు మేజిస్ట్రేట్ 15 రోజుల తర్వాత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించవచ్చు. మొత్తం మీద ఈ నిర్బంధం 60 నుంచి 90 రోజులకు మాత్రమే పరిమితం (నేరాన్ని బట్టి ఆధారపడిఉంటుంది). బీఎన్ఎస్ఎస్2 ఈ విధానంలో మార్పులు చేసింది. వీటి ప్రకారం మొత్తం 60 నుంచి 90 రోజుల నిర్బంధ కాలంలో తొలి 40 నుంచి 60 రోజుల్లోపు, ఏకమొత్తంగా లేదా విడతల వారీగా 15 రోజుల పోలీసు కస్టడీని అధీకృతం చేయవచ్చు. నిందితుడిని తమ కస్టడీకి ఇవ్వమని పోలీసులు వాదించినప్పుడు నిందితుడికి బెయిల్ రావడం సాధ్యం కాదు.
- చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం1976 తో పోలిస్తే ఇది భిన్నం. ఈ చట్టం ప్రకారం నిందితుడి పోలీసు కస్టడీ తొలి 30 రోజులకే పరిమితం. సాధారణ నిబంధన కింద నిందితుడిని తొలి 15 రోజుల్లోగా మాత్రమే పోలీసు కస్టడీకి తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 40 నుంచి 60 రోజుల పొడిగింపు మినహాయింపుగా మాత్రమే ఉపయోగించుకోవాలి. అయితే బీఎన్ఎస్ఎస్2 ప్రకారం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఒక నిందితుడిని పోలీసు కస్టడీకి అడిగే దర్యాప్తు అధికారి అందుకు గల కారణాలను చెప్పాల్సిన అవసరం లేదు. స్టాండింగ్ కమిటీ ఈ క్లాజుకు సంబంధించిన అర్థాన్ని మరింత స్పష్టం చేయాలని కోరింది.

**చేతులకు బేడీలు వేయడం వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం**

- చేతులకు బేడీలు ఏ సందర్భాల్లో వేయవచ్చో బీఎన్ఎస్ఎస్2 వివరించింది.

1. అలవాటు పడిన లేదా పదేపదే నేరాలకు పాల్పడుతున్న నేరస్థుడై ఉండి, గతంలో కస్టడీ నుంచి తప్పించుకున్న వాడైతే...
2. అత్యాచారం, యాసిడ్ దాడి, వ్యవస్థీకృత నేరాలు, మత్తుమందులకు సంబంధించిన నేరాలు, రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినవాడైనప్పుడు

- గతంలో సుప్రీంకోర్టు తీర్పులను, మానవహక్కుల సంఘం మార్గదర్శకాలను ఉల్లంఘించేదిగా ఇది ఉంది. చేతులకు బేడీలు తగిలించడం అమానవీయం, అసంబద్ధం, నిరంకుశం మాత్రమే కాదు రాజ్యాంగంలోని 21వ అధికరణానికి పూర్తి విరుద్ధమని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసింది. కొన్ని అసాధారణ పరిస్థితుల్లో చేతులకు బేడీలు తగిలించాల్సి వచ్చినప్పుడు, సదరు అధికారి అందుకు గల కారణాలను నమోదు చేయాలి. అంతేకాదు విచారణ ఎదుర్కొంటున్న ఖైదీల చేతులకు బేడీలు వేయడానికి న్యాయవ్యవస్థ అనుమతి తప్పనిసరి అని సుప్రీంకోర్టు గతంలో రూలింగ్ ఇచ్చింది. అయితే చేతులకు బేడీలు వేయాలా వద్దా అనే నిర్ణయాన్ని ట్రైల్ కోర్టుకు వదిలేసింది. చేతులకు బేడీలు వేసే నేరాల నుంచి ఆర్థిక నేరాలను మినహాయించాలని స్టాండింగ్ కమిటీ (2023) సిఫారసు చేసింది.

**ఎక్కువ కేసులున్నప్పుడు బెయిల్ రావడం కష్టం**

- సి.ఆర్.పి.సి. ప్రకారం ఒక కేసులో విచారణ ఖైదీ, ఆ కేసుకు సంబంధించిన శిక్షాకాలంలో సగం కంటే ఎక్కువకాలం నిర్బంధంలో ఉంటే, వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ పొందవచ్చు. అయితే మరణశిక్ష విధించదగ్గ నేరాల్లో ఇటువంటి బెయిల్ రాదు. దీన్ని బీఎన్ఎస్ఎస్2 యథాతథంగా కొనసాగిస్తూనే, మొట్టమొదటిసారి నేరానికి పాల్పడినవారు సదరు నేరం శిక్షాకాలంలో మూడోవంతు నిర్బంధంలో కొనసాగినట్లయితే బెయిల్ పొందవచ్చుననే నియమాన్ని చేర్చింది. అయితే ఈ నిబంధన...1.జీవితఖైదు విధించ దగ్గ నేరానికి పాల్పడినప్పుడు, 2. ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో విచారణ ఇంకా కొనసాగుతున్న సందర్భంలో సదరు విచారణ ఖైదీలకు వర్తించదు. ఈ నేపథ్యంలో విచారణ ఖైదీలపై పలునేరాలు మోపుతూ చార్జిషీటు దాఖలు చేయడం సాధారణంగా జరుగుతుంటుంది. దీనివల్ల బెయిల్ పొందడానికి వారు అనర్హులవుతారు. ఉదాహరణకు 2014లో సుప్రీంకోర్టు, మైన్స్ అండ్ మినరల్స్ (డెవలప్‌మెంట్ అండ్ రెగ్యులేషన్స్) యాక్ట్1957 కింద అక్రమ మైనింగ్‌ను నేరంగా పేర్కొనడమే కాకుండా ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం దొంగతనంగా పరిగణించింది.అదేవిధంగా మోటారు వాహనాల చట్టం1988, ఐపీసీ ప్రకారం వేగంగా నిర్లక్ష్యంతో చేసే డ్రైవింగ్ శిక్షార్హమైన నేరం. ఇటువంటి కేసుల్లో వ్యక్తులకు తప్పనిసరి బెయిల్ (మాండేటరీ బెయిల్) లభించదు.
- బెయిల్ ద్వారా విచారణ సమయంలో వ్యక్తికి కస్టడీ నుంచి స్వేచ్ఛ లభిస్తుంది. అయితే బెయిల్ మంజూరు కొన్ని నిబంధనలకు లోబడి ఉంటుంది. నేర నిర్ధారణ కాకముందే అరెస్ట్ చేయడం వల్ల నిందితుడు తేలిగ్గా అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటమే కాదు, సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం వుండదు. ఈ రెండింటికి అవకాశం లేనప్పుడు నిర్బంధించాల్సిన అవసరమే రాదు. బెయిల్ అనేది నిబంధన అని, ఖైదులో పెట్టడం అనేది మినహాయింపు మాత్రమేనని సుప్రీంకోర్టు గతంలో స్పష్టం చేసింది. విచారణ ఖైదీలను సాధ్యమైనంత త్వరగా విడుదల చేయాలని, కేవలం బెయిల్ బాండ్లకు తగిన మొత్తాలను చెల్లించలేక పోవడం కారణంగా పేదలను ఖైదు చేయడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది.

**ప్లీ ఆఫ్ బార్గెయినింగ్ అవకాశం తక్కువ**

- ప్లీ ఆఫ్ బార్గెయినింగ్ అంటే డిఫెన్స్, ప్రాసిక్యూషన్ మధ్య అంగీకారానికి రావడం. నిందితుడు నేరస్థాయిని తగ్గించేందుకు లేదా శిక్ష తగ్గింపునకు అపరాధాన్ని అంగీకరించడం ఇందులో ప్రధానాంశం. ఈ ప్లీ ఆఫ్ బార్గెయినింగ్‌ను 2005లో సి.ఆర్.పి.సి.లో చేర్చారు. అయితే మరణశిక్ష, జీవితఖైదు లేదా ఏడేళ్ల కంటే ఎక్కువ శిక్ష పడే కేసుల్లో ప్లీ ఆఫ్ బార్గెయినింగ్‌కు అనుమతించరు. నేరాన్ని తగ్గించడానికో లేదా నేరం విషయంలో రాజీకి రావడంగా సి.ఆర్.పి.సి. ప్లీ ఆఫ్ బార్గెయినింగ్ పరిగణించదు. నిందితుడు నేరాన్ని అంగీకరించాడని మాత్రమే గుర్తిస్తుంది. బీఎన్ఎస్ఎస్2 ఈ నిబంధనను కొనసాగించింది. నిందితుడు శిక్ష తగ్గింపు కోసం నేరాన్ని అంగీకరించడంగానే భారత్‌లో ప్లీ ఆఫ్ బార్గెయినింగ్‌ను పరిగణిస్తారు. దీనికి సంబంధించి ఒక నిబంధనను బీఎన్ఎస్ఎస్2 పొందుపరచింది. దీని ప్రకారం అభియోగాలను రూపొందించడానికి 30 రోజుల ముందు, నిందితుడు ప్లీ ఆఫ్ బార్గెయినింగ్‌కు సంబంధించిన దరఖాస్తును పూర్తి చేయాలి. ఈ కాలపరిమితి ప్లీ ఆఫ్ బార్గెయినింగ్ ప్రభావశీలతపై ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా శిక్ష తగ్గింపునకు అవకాశ పరిమితిని కుదించడం ఇందుకు కారణం.

**జైలు వ్యవస్థలో రద్దీ**

- బెయిల్, ప్లీ ఆఫ్ బార్గెయినింగ్ అవకాశాలను తగ్గించడం జైళ్లలో ఖైదీల సాంద్రత పెరగడానికి దోహదం చేస్తుంది. 2021 డిసెంబర్ నాటికి భారతీయ జైళ్లలో ఉన్న ఖైదీల సంఖ్య 5.5లక్షలు. మొత్తం మీద ఆక్యుపెన్సీ రేటు 130%. 2021లో దేశంలో మొత్తం ఖైదీల్లో విచారణ ఖైదీలే 77% ఉన్నట్లు తేలింది.వీరిలో 30% మంది విచారణ ఖైదీలు ఏడాది లేదా అంతకంటే ఎక్కువ కాలంగా జైళ్లలో మగ్గుతున్నారు. ఎనిమిది శాతం మంది మూడేళ్లకు పైగా నిర్బంధంలో కాలం గడుపుతున్నారు.

**ఆస్తుల జప్తుల్లో రక్షణలు**

- నేరపూరిత కార్యకలాపం ద్వారా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఆస్తులను కూడగట్టడం నేరం. కింది సందర్భాల్లో ఆస్తుల స్వాధీనానికి పోలీసులకు సి.ఆర్.పి.సి. అధికారాలిచ్చింది.

1. దొంగతనం చేశాడన్న అనుమానం ఏర్పడినప్పుడు లేదా ఆరోపణలు వచ్చినప్పుడు
2. నేరానికి పాల్పడ్డాడన్న అనుమాన పరిస్థితులు నెలకొన్నప్పుడు.

- ఇవి చరాస్తులకు మాత్రమే వర్తిస్తాయి. దీన్ని స్థిరాస్తులకు కూడా బీఎన్ఎస్ఎస్2 విస్తరించింది. స్వాధీనం చేసుకున్న ఆస్తుల విషయంలో బీఎన్ఎస్ఎస్2 పేర్కొన్న నిబంధనలకు, మనీ లాండరింగ్ యాక్ట్2022 (పీఎంఎల్ఏ) నిబంధనలకు మధ్య తేడా ఉంది. కొన్ని ప్రత్యేక నేరాల్లో మనీ లాండరింగ్ ద్వారా సంపాదించిన ఆస్తుల స్వాధీనానికి పీఎంఎల్ఏ అనుమతిస్తుంది. అయితే ఇటువంటి ఆస్తుల రక్షణల విషయంలో పీఎంఎల్ఏ పేర్కొన్న అంశాలు బీఎన్ఎస్ఎస్2లో లేవు. పీఎంఎల్ఏ కింద స్వాధీన కాలపరిమితి 180 రోజులు. జప్తునకు 30 రోజుల ముందు ఆస్తులు ఎందుకు స్వాధీనం చేసుకోకూడదంటూ నోటీసులు పంపాల్సి ఉంటుంది. స్వాధీన సమయంలో స్థిరాస్తులను అనుభవించే అవకాశాన్ని నిరోధించకూడదు. అయితే స్వాధీనం చేసుకున్న ఆస్తులకు కాలపరిమతిని బీఎన్ఎస్ఎస్2 పేర్కొనలేదు. అయితే నిందితుడికి 14రోజుల ముందు షోకాజ్ నోటీసు జారీ చేయవచ్చునని పేర్కొంది.

**నేరస్థుడి గుర్తింపునకు సమాచార సేకరణ**

- అరెస్టయిన వ్యక్తుల చేతిరాతను లేదా సంతకాన్ని సేకరించే అధికారాన్ని మేజిస్ట్రేట్‌కు కట్టబెడుతూ 2005లో సి.ఆర్.పి.సి.లో ప్రభుత్వం సవరణ చేసింది. వీటికితోడు నిందితుడి వేలిముద్రలు, కంఠస్వర నమూనాల్ని కూడా సేకరించవచ్చునన్న నిబంధనను కూడా బీఎన్ఎస్ఎస్2 చేర్చింది. కేసు విచారణ సందర్భంగా ఇంకా అరెస్ట్ కాని వ్యక్తుల నుంచి కూడా సమాచార నమూనాలు సేకరించేందుకు బీఎన్ఎస్ఎస్2 అనుమతిస్తుంది. ది క్రిమినల్ ప్రొసీజర్ (ఐడెంటిఫికేషన్) యాక్ట్ 2022, వేలిముద్రలు, చేతిరాత బయలాజికల్ నమూనాలను సేకరించడానికి వీలు కల్పించింది. ఇటువంటి సమాచారాన్ని అరెస్టయిన వారు, నేరం రుజువైన వారి నుంచి నిందితులు కాని వారి నుంచి కూడా సేకరించవచ్చు. ఈ సమాచారాన్ని 75 సంవత్సరాల వరకు భద్రపరచవచ్చు. నేరస్థులు, నిందితుల సమాచారాన్ని సేకరించి, వాటిని భద్రపరచడానికి వీలుగా నిబంధనలతో కూడిన ఒక చట్టాన్ని ఇటీవల ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. వాటిని మరింత విస్తృత పరచిందీ లేనిదీ బీఎన్ఎస్ఎస్2లో స్పష్టం కాలేదు. 2022లో తీసుకువచ్చిన ఈ చట్టం రాజ్యాంగబద్ధత అంశం ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు పరిశీలనలో ఉంది.

**సీనియర్ సిటిజన్ల నిర్వహణ**


- సి.ఆర్.పి.సి.కింద తగినంత ఆదాయ వనరులు కలిగిన వ్యక్తులు, తమ జీవనాన్ని గడపడానికి ఇబ్బందులు పడుతున్న తమ తల్లిదండ్రులకు, నెలకు కొంత మొత్తాన్ని చెల్లించే విధంగా మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేయవచ్చు. సదరు ఆదేశాలను ఖాతరు చేయకపోతే, ఆ మొత్తాన్ని చెల్లించేందుకు మేజిస్ట్రేట్ వారంట్ జారీచేయవచ్చు. అంతే కాదు ఒక నెల లేదా ఆ మొత్తాన్ని చెల్లించే వరకు జైలుశిక్ష విధించవచ్చు కూడా. ఈ నిబంధనను బీఎన్ఎస్ఎస్2 కొనసాగించింది.

**ప్రజల భద్రతకు విధివిధానాలు**

- నేరాల దర్యాప్తు, విచారణకు సంబంధించిన విధివిధానాలను సి.ఆర్.పి.సి. వివరిస్తుంది. శాంతిభద్రతల నిర్వహణకు అవసరమైన నిబంధనలు సి.ఆర్.పి.సి.లో ఉన్నాయి. ప్రజల భద్రతకు సంబంధించి మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేయవచ్చునన్న నిబంధనలు కూడా ఇందులో ఉన్నాయి. బీఎన్ఎస్ఎస్2 ఈ నిబంధనలను ప్రత్యేక అధ్యాయాల్లో కొనసాగించింది. ప్రజల భద్రత నిర్వహణ, విచారణ విధానాలు వేటికవే ప్రత్యేకం. వీటిని ఒకే చట్టం కింద చేర్చాలా లేక వేర్వేరు చట్టాల కింద చూడాలా అనేది ఇంకా స్పష్టం కాలేదు. రాజ్యాంగం ప్రకారం ప్రజాభద్రత అనేది రాష్ట్ర పరిధిలోనిది. మరి సి.ఆర్.పి.సిలోని అంశాలు ఉమ్మడి జాబితా కిందికి వస్తాయి. అందువల్ల సందిగ్ధత కొనసాగుతుంది.

## బీఎన్ఎస్ఎస్2: విహంగ వీక్షణం

- బీఎన్ఎస్ఎస్2 ప్రధాన లక్ష్యం నేర న్యాయ వ్యవస్థను మరింత మెరుగు పరచడం. ఇందులో అనుసరించే విధివిధానాలను మరింత క్రమబద్ధం చేయడం ద్వారా జాప్యాన్ని బాగా తగ్గించడం ప్రధాన ఉద్దేశం. సి.ఆర్.పి. సి.లోని చాలా నిబంధనలను తొలగించడం లేదా సవరించడం ద్వారా బీఎన్ఎస్ఎస్2 చట్టాన్ని మరింత సరళతరం చేశారు. తగిన రక్షణలను కల్పించడం ద్వారా ఈ చట్టం నిందితుడి హక్కులను బలోపేతం చేసింది. ముఖ్యంగా విచారణ సమయంలో లాయర్‌ను ఏర్పాటు చేసుకునే హక్కు కల్పించడం ద్వారా, విచారణను మరింత పారదర్శకం చేసింది. ఒక పోలీసు అధికారి లేదా మరే ఇతర వ్యక్తులు ఒక వ్యక్తిని వారంట్ లేకుండా అరెస్ట్ చేసే సమయంలో, అతడిని ఏ నేరం కింద అరెస్ట్ చేస్తున్నది, అతడు పాల్పడిన నేరానికి సంబంధించిన వివరాలు పూర్తిగా తెలియ జేయాల్సి ఉంటుంది. అరెస్టయిన వ్యక్తిని కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ అధికారి పూర్తిగా పరీక్షించాలి. ఒకవేళ అటువంటి అధికారి అందుబాటులో లేకపోతే, రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీస్‌నర్ ఈ పరీక్షలు నిర్వహించవచ్చు. చాలా కేసుల్లో వారంట్ లేకుండానే నిందితుడిని అరెస్ట్ చేసేం దుకు బీఎన్ఎస్ఎస్2 వీలు కల్పిస్తుంది. దీని ద్వారా అరెస్ట్ చేసే అవకాశాలను మరింత విస్తృతం చేసింది. నేర విచారణలో పోలీసులకు మరిన్ని అధికారాలను బీఎన్ఎస్ఎస్2 కల్పిస్తుంది. ఇదే సమయంలో నిర్ణీత కాలవ్యవధిలోగా దర్యాప్తు ముగించాలని కూడా నిర్దేశిస్తోంది. విచారణ విధానాన్ని బీఎన్ఎస్ఎస్2 మరింత క్రమబద్ధం చేసింది. కోర్టులు కేసు విచారణను నిర్ణీత కాలవ్యవధిలో ముగించి, తీర్పు చెప్పాల్సి ఉంటుంది.




**విమర్శలు**

- కింది అంశాల విషయంలో విమర్శలు వ్యక్తమయ్యాయి. నిందితుడికి బెయిల్ లభించడం చాలా కష్టం. ఇంకా ''ప్లీ ఆఫ్ బార్గెయినింగ్'' (నేర న్యాయ కార్యకలాపాల్లో ఒక అంగీకారానికి వచ్చే ప్రక్రియ) పరిధి కూడా చాలా తగ్గిపోతుంది. నిందితుడు తన వద్ద ఉన్న డిజిటల్ పరికరాలు, వాటిల్లోని విషయాలు ఒక పోలీసు అధికారికి తప్పనిసరిగా అందుబాటులో ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. విచారణకు ముందే పోలీసులు నిందితుడి ఆస్తులను స్వాధీనం చేసుకోవచ్చు. కేసుపెట్టదగిన నేరాల్లో కనిష్టంగా మూడేళ్లు, గరిష్టంగా ఏడేళ్లు శిక్ష విధించవచ్చు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు పోలీసులు ప్రాథమిక విచారణ జరపడాన్ని బీఎన్ఎస్ఎస్2 తప్పనిసరి చేసింది.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్



# మూసీ నదికి వరదలు వచ్చిన సమయంలో నిజాం రాజు ఎవరు ?

డీఎస్సీ ప్రత్యేకం
సోషల్ - హిస్టరీ

**11. కింది వాక్యాలు సరికానివి గుర్తించండి.**
ఎ. దేవరాయ-2, ముస్లిం పోరాట యోధులను నియమించి వారికి నూతన యుద్ధతంత్రాలు నేర్పించాడు. వారికి సైనిక శిబిరాల్లో మసీదులు కూడా నిర్మించాడు
బి. శ్రీకృష్ణదేవరాయలు స్వయంగా తెలుగు సాహిత్యంలో కవి. ఇతన్ని వికట కవి అని పిలిచేవారు.
సి. అయిదుగురు బహమని సుల్తాన్‌లు 1565లో ఏకమై రక్కసితంగడి యుద్ధం లేదా తళ్లికోట యుద్ధంలో రామరాయలను ఓడించి, విజయనగర పట్టణాన్ని నాశనం చేశారు
డి. వెంకటపతి రాయలు కాలంలో రాజధానిని తిరుపతికి సమీపంలోని చంద్రగిరికి మార్చారు
1) ఎ, బి　2) సి, డి
3) బి　4) డి



నదిపై సూఫీ సంతు హజరత్ హుస్సేన్ షా వలీ డిజైన్‌లో హుస్సేన్ సాగర్‌ను 1562లో నిర్మించారు. ఇది కృత్రిమ చెరువు.
సి. హైదరాబాద్ నగర వాస్తు శిల్పి - కులీకుతుబ్ షా
డి. మాసాబ్‌ట్యాంక్‌ను తవ్వించి - హయత్ భక్షీ బేగం
1) బి, డి　2) ఎ, సి
3) ఎ, బి, సి　4) ఎ మాత్రమే

**12. గోల్కొండను పాలించిన కుతుబ్‌షాహీ రాజులు, వారు పాలించిన కాలాలతో పోల్చండి.**

| | |
|---|---|
| 1. అబ్దుల్లా, కుతుబ్‌షా | ఎ. 1626 - 1672 |
| 2. ఇబ్రహీం కుతుబ్‌షా | బి. 1550 - 1580 |
| 3. మహమ్మద్ కుతుబ్‌షా | సి. 1580 - 1612 |
| 4. అబుల్ హసన్ తానీషా | డి. 1672 - 1687 |
| 5. మహ్మద్ కుతుబ్‌షా | ఇ. 1612 - 1626 |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ　2) 1-ఇ, 2-డి, 3-సి, 4-ఎ, 5-బి
3) 1-ఎ, 2-బి, 3-డి, 4-ఇ, 5-సి　4) 1-ఇ, 2-సి, 3-డి, 4-ఎ, 5-బి

**13. కింది వాక్యాల్లో సరైనవి గుర్తించండి**
ఎ. కులీకుతుబ్‌షా తండి ఇబ్రహీం ముస్లిం అయినా పరమత సహనం కలిగి తెలుగు కవులను కూడా పోషించడంతో మల్కిభరాముగా ప్రశస్తిపొందాడు
బి. ఇబ్రహీం కుతుబ్‌షా కాలంలోనే కృష్ణా

**14. కింది రెండు ప్రవచనాలను పరిశీలించండి.**
ప్రవచనం (ఎ) - అబుల్ హసన్ తానీషా కాలంలో ఔరంగజేబు 1687లో గోల్కొండ కోటను ఆక్రమించారు
ప్రవచనం (బి) - 1707లో ఔరంగజేబు మరణానంతరం బలమైన నాయకత్వం లేమితో 1724 వరకు గోల్కొండ కోటను పాలించే గొప్పరాజులు లేకపోయారు (కొద్దికాలం సర్వాయిపాపన్నను తప్పిస్తే)
1) ప్రవచనం (ఎ) సరైనది, (బి) కాదు
2) (బి) సరైనది, ఎ కాదు
3) (ఎ), (బి) సరైనవి
4) ఎ, బి తప్పు

**15. నిజాం రాజులు, వారి పాలనా కాలాన్ని పోల్చండి.**

| | |
|---|---|
| 1. నాసిర్-ఉద్-ద్దౌలా | ఎ. 1829-1857 |
| 2. నిజాం అలీఖాన్ | బి. 1762-1803 |
| 3. సికందర్-జా | సి. 1803-1829 |
| 4. అఫ్జల్ ఉద్దౌలా | డి. 1857-1869 |
| 5. మీర్-మహబూబ్ అలీ ఖాన్ | ఇ. 1869-1911 |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-ఇ, 5-డి　2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
3) 1-ఇ, 2-బి, 3-సి, 4-డి, 5-ఎ　4) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి, 5-ఇ

**16. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
ఎ. మధ్య ఆసియాను సమర్ఖండ్ రాజధానిగా పాలించిన తైమూర్ చక్రవర్తిని మొఘల్ వంశ మూలపురుషుడిగా పరిగణిస్తారు
బి. మొఘలులు మధ్య ఆసియాను ఏలిన అత్యంత గొప్ప మంగోలు చక్రవర్తులు చెంఘిజ్‌ఖాన్, తైమూర్‌ల వంశానికి చెందినవారు
1) ఎ, బి　2) ఎ
3) బి　4) ఎ, బి

**17. జతపరచండి.**

| | |
|---|---|
| 1. షాజహాన్ | ఎ. 1530-1556 |
| 2. అక్బర్ | బి. 1526-1530 |
| 3. బాబర్ | సి. 1556-1605 |
| 4. హుమాయూన్ | డి. 1658-1707 |
| 5. ఔరంగజేబు | ఇ. 1605-1627 |
| 6. జహంగీర్ | ఎఫ్. 1627-1658 |

1) 1-సి, 2-ఎఫ్, 3-బి, 4-ఎ, 5-డి, 6-ఇ
2) 1-ఎఫ్, 2-సి, 3-బి, 4-ఎ, 5-డి, 6-ఇ
3) 1-ఎఫ్, 2-సి, 3-బి, 4-డి, 5-ఎ, 6-ఇ
4) 1-సి, 2-ఎఫ్, 3-ఎ, 4-బి, 5-డి, 6-ఇ

**18. కింది వాటిలో సరికానివాటిని గుర్తించండి.**
ఎ. హుమాయూన్‌ను షేర్‌ఖాన్ ఓడించి ఇరాన్‌కు తరిమేయగా మళ్లీ తిరిగివచ్చి 1555లో ఢిల్లీని ఆక్రమించున్నాడు. కానీ 1556లో ప్రమాదంలో మరణించాడు
బి. అక్బర్ చక్రవర్తి అయ్యేనాటికి అతని వయస్సు 13 సంవత్సరాలు మాత్రమే కానీ అతనే ఎక్కువ సంవత్సరాలు పాలించన మొఘల్ రాజు, మొఘల్ సైన్యాన్ని బాగా పటిష్టం చేశాడు
సి. ఔరంగజేబు తన ముగ్గురు సోదరులను ఓడించి చంపేశాడు. షాజహాన్‌ను బందీ చేయడంతో శేషజీవితం ఆగ్రా జైల్లో గడపాల్సి వచ్చింది
4. ఔరంగజేబు 1658లో బీజాపూర్‌ను, 1687లో గోల్కొండను ఆక్రమించుకొన్నాడు
1) ఎ, బి　2) సి
3) పైవన్నీ　4) పైవేవీ కావు

**19. జతపరచండి.**

| | |
|---|---|
| 1. నిజాం అలీఖాన్ | ఎ. 1829-57 |
| 2. మీర్‌మహబూబ్ అలీఖాన్ | బి. 1803-29 |
| 3. సికందర్ జా | సి. 1869-1911 |
| 4. నాసిర్ ఉద్ దౌలా | డి. 1762-1803 |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి　2) 1-డి, 2-ఎ, 3-సి, 4-బి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ　4) 1-డి, 2-బి, 3-సి, 4-ఎ

**20. కింది వాటిలో సరికానివి గుర్తించండి.**
ప్రవచనం (ఎ) - మొఘల్ ప్రాబల్యానంతరం దక్కన్ సామంతుడు చిన్‌ఖిలిజ్ ఖాన్ అసఫ్‌జాహీ వంశపాలన చేశాడు. మొత్తం 10 మంది రాజులు 1724-1948 వరకు పాలించారు
ప్రవచనం (బి) - నాజర్‌జంగ్, ముజఫర్‌జంగ్ సలాబత్ జంగ్‌లకు నిజాం అనే బిరుదు మరాఠాలు ఇవ్వలేదు కాబట్టి మిగిలిన వారినే అంటే మొత్తం 7 మంది రాజులు అని పిలిచేవారు
1) ఎ　2) బి
3) ఎ, బి　4) పైవేవీ కావు

**21. కింది వాక్యాల్లో సరికానివి గుర్తించండి.**
ఎ. 18వ శతాబ్దం చివరి భాగంలో హైదరాబాద్ అభివృద్ధి పంథాను చేపట్టింది. నిజాం రాజులకు సాలార్ జంగ్-1 ఇదే కాలంలో దివాన్‌గా ఉండి సంస్కరణకు నాంది పలికాడు
బి. ఆరో నిజాం కాలంలోనే అసఫియా గ్రంథాలయం, విక్టోరియా స్మారక అనాథ శాల, మహబూబియా బాలికల పాఠశాలలు నిర్మించారు
సి. మూసీ నదికి వరదలు వచ్చిన సమయంలో నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్
డి. భారత యూనియన్ v/s నిజాం సైన్యం మధ్య ఆపరేషన్ పోలో జరిగింది 1948 సెప్టెంబర్ 13 నుంచి 1948 సెప్టెంబర్ 17 మధ్య
1) ఎ, బి　2) సి, డి
3) ఎ　4) ఎ, సి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 11.3 | 12.1 | 13.4 | 14.3 |
| 15.2 | 16.1 | 17.2 | 18.4 |
| 19.3 | 20.2 | 21.4 | |

మామిళ్ల కల్యాణ్ గౌడ్
ఏకేఆర్ స్టడీ సర్కిల్
వికారాబాద్



విద్య, ఉద్యోగ సమాచారం

**బీటెక్ ఫైర్ ఇంజినీరింగ్**

నాగ్‌పూర్‌లోని నేషనల్ ఫైర్ సర్వీసెస్ కాలేజీ (ఎన్ఎఫ్ఎస్‌సీ)లో కింది కోర్సులో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- **కోర్సు:** బీటెక్ (ఫైర్ ఇంజినీరింగ్)
- **సీట్ల సంఖ్య:** 60
- **అర్హతలు:** కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (ఫిజిక్స్, మ్యాథ్స్) సబ్జెక్టులుగా కెమిస్ట్రీ లేదా బయోటెక్నాలజీ/బయాలజీ లేదా తత్సమాన కోర్సుల్లో ఉత్తీర్ణతతోపాటు జేఈఈ (మెయిన్)-2024 ఆల్ ఇండియా ర్యాంక్ తప్పనిసరి.
- **ఎంపిక విధానం:** జేఈఈ మెయిన్-2024 ర్యాంక్ ఆధారంగా, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్యపరీక్షల ద్వారా
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 2
- **దరఖాస్తు ఫీజు:** రూ.500
- **వెబ్‌సైట్:** https:// nfscbtechadmissions.com

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

- భారత నాగరిక్ సురక్ష (రెండవ) సంహిత, డీఎస్సీ సోషల్ - హిస్టరీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.